www.aksharadarbar.com
సోమవారం 14, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :212 | పేజీలు : 05 | వెల : 05

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

వరంగల్ లోని భద్రకాళి అమ్మవారిని కేంద్ర బొగ్గు గనులు, మైన్స్ శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సోమవారం దర్శనం చేసుకున్నారు. భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం వచ్చిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డీవో వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

–అక్షరదర్బార్, హనుమకొండ

03

అన్ ఫ్రెండ్లీ పోలీసింగ్..!

- దసరా వేడుకల్లో పోలీసుల ఓవరాక్షన్
- యువకుడిని చితకబాదిన వైనం
- పోలీస్ స్టేషన్ ముందు బాధిత కాలనీవాసుల ధర్నా
- షాడో పోలీసుల హల్ చల్

03

కాటారం సబ్ డివిజన్ లో ఫ్రెండ్లీ పోలిసింగ్ వ్యవస్థను ఓ అధికారి ఆధ్వర్యంలో తుంగలో తొక్కుతున్న తీరు విమర్శలకు దారి తీస్తున్నది. సదరు పోలిస్ అధికారి కేవలం డబ్బున్న బడాబాబులు, అధికార పార్టీ లీడర్లతో మాత్రమే ఫ్రెండ్లీ పోలిస్ వ్యవస్థను కొనసాగిస్తుండగా చూస్తూ ఊరుకోవడం పోలిస్ ఉన్నతాధికారుల వంతైందని కాటారం సబ్ డివిజన్ ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. ఇక్కడి లీడర్లంతా మాకు ఫ్రెండ్స్ అంటూ మ్యానేజ్ చేసుకుంటుండగా ప్రేక్షక పాత్ర వహించాల్సిన పరిస్థితి సదరు పోలిస్ బాస్ కు ఎదురవుతోంది. దీంతో ఆయా మండలాల్లో కొందరు పోలిస్ అధికారుల తీరు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాటారం సబ్ డివిజన్ లో మళ్లీ పోలిస్ పటేల్ వ్యవస్థ నడస్తుందంటూ ఆయా మండలాల సీనియర్ సిటిజన్స్ గుర్తు చేసుకుంటున్నారు.

–అక్షరదర్బార్, కాటారం

గుట్టమీద పంచాయతీ..

- అవస్థలు పడుతున్న ప్రజలు...
- పింఛన్లు తీసుకునేందుకు వృద్ధుల ఇబ్బందులు...
- పట్టింపులేని అధికారులు....
- చోద్యం చూస్తున్న నాయకులు...

05

వివాదాల్లో ఫైర్ బ్రాండ్!



మొన్న ఎమ్మెల్యే రేవూరితో ఫోన్ ద్వారా వాగ్వాదం
నిన్న సమంతపై వ్యాఖ్యలతో దుమారం
నేడు దర్మారం ఫ్లెక్సీ ఘటనతో కొత్త వివాదం

- ఆటోలో స్టేషన్ కు చేరుకోవడం, సీఐ సీట్ లో కూర్చోవడంపై హాట్ టాపిక్
- సర్వత్రా ఆసక్తి రేపుతున్న మంత్రి కొండా సురేఖ వివాదాల అంశం

2

రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో చిక్కుకుంటుండటం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది. రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న ఫైర్ బ్రాండ్ చేస్తున్న వ్యాఖ్యలు, నిర్ణయాలు సంచలనం సృష్టిస్తున్నాయి. రాజకీయంగానూ ఆసక్తి రేపుతున్నాయి. ఇటీవల సినీ నటుడు నాగార్జున కుటుంబంపై మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో దుమారం రేపాయి. తాజాగా దర్మారం ఘటనపై ఆమె పోలీసు స్టేషన్ కు వెళ్లటం, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (సీఐ) సీట్ లో కూర్చోవటం వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో సురేఖ వరస వివాదాలపై ఇపుడు హాట్ టాపిక్ నడుస్తుంది.

- అక్షరదర్బార్, హైదరాబాద్

18న ఆ నలుగురి వాంగ్మూలం నమోదు

- కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం దావా
- పిటిషన్‌పై విచారణ జరిపిన నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు
- బాల్క సుమన్, దాసోజు శ్రవణ్, సత్యవతి, తుల ఉమ వాంగ్మూలాలను నమోదు చేయనున్న కోర్టు

4

ఎస్సై సస్పెన్షన్

- ఓ హత్యా కేసులో నిందితులతో కుమ్మక్కు
- రూ.లక్ష లంచం తీసుకున్నారని ఆరోపణ

02

గుండెపోటుతో జర్నలిస్టు సుభాష్ మృతి

- పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు నివాళి
- జర్నలిస్టు సుభాష్ మృతి తీరని లోటని సంతాపం
- బీమారంలో విషాదం

సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నాయకపు సుభాష్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. రెండు దశాబ్దాల నుంచి మీడియాలో తనదైన ముద్ర వేసిన ఆయన మృతి పట్ల పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హనుమకొండ ములుగు రోడ్డులోని అజార హాస్పిటల్ లో మృతి చెందిన తర్వాత సుభాష్ మృతదేహాన్ని హనుమకొండ భీమారంలోని ఆయన ఇంటికి చేర్చారు. సమాచారం తెలియగానే ఆయన స్నేహితులు, జర్నలిస్టులు, ఇతరులు పెద్ద సంఖ్యలో బీమారం చేరుకొని సుభాష్ మృతి పట్ల సంతాపం వెలిబుచ్చారు.

- అక్షరదర్బార్, హనుమకొండ

04

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

వరుస వివాదాల్లో

సంచలనం సృష్టిస్తున్న కొండా సురేఖ వ్యాఖ్యలు, నిర్ణయాలు

ఫైర్ బ్రాండ్!

- మొన్న ఎమ్మెల్యే రేవూరితో ఫోన్ ద్వారా వాగ్వాదం
- నిన్న సమంతపై వ్యాఖ్యలతో దుమారం
- నేడు ధర్మారం ఫ్లెక్సీ ఘటనతో కొత్త వివాదం
- ఆటోలో స్టేషన్ కు చేరుకోవడం, సీఐ సీట్ లో కూర్చోవడంపై హాట్ టాపిక్
- సర్వత్రా ఆసక్తి రేపుతున్న మంత్రి కొండా సురేఖ వివాదాల అంశం

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో చిక్కుకుంటుం డటం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది. రాష్ట్ర మంత్రి వర్గంలో ఉన్న ఫైర్ బ్రాండ్ చేస్తున్న వ్యాఖ్యలు, నిర్ణయాలు సంచలనం సృష్టిస్తున్నాయి. రాజకీయంగానూ ఆసక్తి రేపు తున్నాయి. ఇటీవల సినీ నటుడు నాగార్జున కుటుంబంపై మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో దుమారం రేపాయి. తాజాగా ధర్మారం ఘటనపై ఆమె పోలీసు స్టేషన్ కు వెళ్లటం, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (సీఐ) సీట్ లో కూర్చోవటం వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో సురేఖ వరస వివాదాలపై ఇపుడు హాట్ టాపిక్ నడుస్తుంది.

- వివాదాలు ఇవే

కొద్ది నెలల క్రితం మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ వివాదా నికి దారి తీసింది. ఈ క్రమంలో చోటు చేసుకున్న ఇరువురి వాగ్వాదం ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. తర్వాత మీడియాలోనూ రావడంతో ఈ వివాదంపై పార్టీ అధిష్ఠానం కలగజేసుకున్నట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను టార్గెట్ చేసే క్రమంలో సమంత, నాగచైతన్య గురించి మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలపై పెద్ద దుమారమే చెలరేగింది. దీంతో కేటీఆర్ అంశం పక్కకు పోయి.. సురేఖ టార్గెట్ అయ్యారు. ఆ తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో సురేఖ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నా.. వివాదం మాత్రం సమిసిపోలేదు. మంత్రి సురేఖపై హీరో నాగార్జున కేసు దాఖలు చేసారు. పరువు నష్టం దావా వేశారు. ఈ వ్యవహారంపైన నాగార్జున భార్య అమల ఫోన్ ద్వారా ప్రియాంక గాంధీతో మాట్లాడారు. ఈ క్రమంలో పార్టీ నాయకత్వం సురేఖ విషయంలో చర్యలు తీసుకుంటామనే సంకేతాలు ఇచ్చింది. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు కొందరు మంత్రి సురేఖకు మద్దతు తెలపటం కొస మెరుపు. మాజీ మంత్రి కేటీఆర్ కూడా ఇటీవల కొండా సురేఖపై పరువు నష్టం దావా వేశారు. నాగార్జున, కేటీఆర్ ఆమెపై వేసిన కేసులు కోర్టు విచారణలో ఉన్న విషయం తెలిసిందే.

- తాజాగా ధర్మారం ఘటన

మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గాల మధ్య ఉన్న ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరడంతో తాజాగా మరో వివాదం తెరపైకి వచ్చింది. రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గీయులతో సురేఖ వర్గీయుల మధ్య కొనసాగుతున్న విభేదాలు పోలీసు స్టేషన్ వరకు చేరాయి. కొండా సురేఖ వర్సెస్ రేవూరి అన్నట్టుగా పొలిటికల్ వార్ ఓ రేంజ్ లో జరుగుతోంది. గీసుకొండ మండలంలోని ధర్మారంలో దసరా పండుగను పురస్కరించుకుని వెలిసిన ఫ్లెక్సీలో ఎమ్మె ల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఫోటో లేదనే గొడవతో మొదలైన వివాదం, తర్వాత ఫ్లెక్సీల చింపివేత, దాడులు, రాస్తారోకో, అరెస్టుల దాకా వెళ్లింది. దీంతో మంత్రి కొండా సురేఖ రం గంలోకి దిగి ధర్మారం చేరుకోవడం, రాస్తారోకో జరుగు తుండగానే ఆమె కాన్వాయిని వదిలి ఒక ఆటోలో గీసు కొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్కు వెళ్లడం.. సీఐ కుర్చీలో కూర్చోవడం మరో వివాదానికి దారి తీసింది. మం త్రి హోదాలో ఆమె తమ అనుచరులను విడిచి పెట్టాలని, వారిని కొట్టిన సీఐ, ఏసీపీ, డీసీపీని రిలీవ్ చేయాలని డి మాండ్ చేయటం పెను దుమారం రేపింది. అంతేకాదు ద ర్మారం ఘటనపై మంత్రి కొండా సురేఖ సీపీతో ఫోన్ ద్వా రా, పోలీసు స్టేషన్ లోనూ పోలీసు అధికారులతో మా ట్లాడిన వ్యాఖ్యలు ఆడియోలు సోషల్ మీడియాలో వైరల్ కా వడం చర్చనీయమైంది. ప్రధానంగా మంత్రి కొండా సురేఖ వివాదాలపై రాజకీయంగా హాట్ టాపిక్ నడుస్తుంది. సురే ఖ వివాదాలపై అధికార పార్టీలో నాయకత్వం ఎలా ఫీలవు తుందనే అంశంపై ప్రస్తుతం ఆసక్తికర చర్చ జరుగుతుంది.

హెడ్ కానిస్టేబుల్ పై యువకుల దాడి

- ధర్మారం వద్ద ఘటన

అక్షరదర్బార్, వరంగల్: గీసుకొండ మండలంలోని ధర్మారంలో ఆదివారం అర్ధరాత్రి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బి భిక్షపతిపై ముగ్గురు యువకులు దాడి చేశారు. వివరాల్లోకి వెళితే... వరంగల్ జిల్లాలోని మామునూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ భిక్షపతి డ్యూటీ ముగించుకుని వస్తుండగా వరంగల్ నగరంలో ధర్మారం వద్ద ముగ్గురు యువకులు ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆపారు. వాహనానికి నెంబరు ప్లేటు లేకుండా ఎలా తిరుగుతున్నారు అంటూ హెడ్ కానిస్టేబుల్ పై స్థానిక యువకులు అనిల్, మరో ఇద్దరు దాడి చేసి భిక్షపతిపై వద్ద ఉన్న సెల్ ఫోన్ లాక్కున్నారు. ఆ సమయంలో పెట్రోలింగ్ లో ఉన్న గీసుకొండ ఎస్సై కుమార్ సంఘటన స్థలానికి చేరుకునే సరికి ఇద్దరు యువకులు పరార్ అయ్యారు. అనిల్ అనే యువ కుడిని గుర్తించి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ పై దాడికి పాల్పడిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎస్సై సస్పెన్షన్

- ఓ హత్య కేసులో నిందితులతో కుమ్మక్కు
- రూ.లక్ష లంచం తీసుకున్నారని ఆరోపణ

అక్షరదర్బార్, నల్గొండ: ఓ హత్య కేసులో నిందితులతో కుమ్మక్కై అవినీతికి పాల్పడిన సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్సై)పై వేటు పడింది. విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో మల్టీ జోన్ -2 ఐజీపీ సత్యనారాయణ ఆ ఎస్సైని సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళితే.. నల్గొండ జిల్లా గుర్రంపోడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల ఓ హత్య జరిగింది. ఈ హత్య కేసు విచార ణలో గుర్రంపోడు ఎస్సై వి నారాయణరెడ్డి నిందితులతో కుమ్మక్కై ఏ-2, ఏ-3లను నిందితులుగా పేర్కొనకుండా రూ.లక్ష లంచం స్వీకరించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నల్గొండ జిల్లా ఎస్పీ విచారణ జరిపారు. తాజాగా నల్గొండ జిల్లా ఎస్పీ నుంచి అందిన విచారణ నివేదిక ఆధారంగా మల్టీజోన్-2 ఐజీపీ సత్యనారాయణ గుర్రంపోడు ఎస్సై వి నారాయణరెడ్డిని సస్పెండ్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఎస్సై నారాయణరెడ్డి పోలీసు శాఖ ప్రతిష్టను దిగజార్చారని తెలిపారు.

గురుకులాలను తొలగించే ప్రయత్నం చేస్తే ఊరుకోం

బీఆర్ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

అక్షర దర్బార్, హైదరాబాద్ : ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తప్పేమీ కాదని, వాటిని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్కు మార్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సర్కారు ఏర్పాటు చేసిన 1,023 గురుకులాలను ఉంచుతు న్నారా?, ఊడగొడుతున్నారా? అనేది చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే కొత్తగా 119 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేస్తున్నారా? అనేది స్పష్టంగా ప్రకటించాలని కోరారు. భవనాల కోసం పేరు మార్పా? లేకుంటే కొత్తస్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారా? అనేది స్పష్టం చేయాలన్నారు. ప్రభుత్వ జీవోలను, డీపీఆర్ను చూస్తే గురుకులాలను మెర్జింగ్ చేస్తున్నట్టు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులాలను తొలగించే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

సమర్థవంతంగా చెత్త నిర్వహణ

- లాండ్రోమార్ట్ పోతన ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను పరిశీలించిన మేయర్, డీఎంఏ, కమీషనర్
- ఐసీసీ సెంటర్ పనితీరును అడిగి తెలుసుకున్న డీఎంఏ

పోతన నగర్ లో పర్యటిస్తున్న అధికారులు

అక్షరదర్బార్, వరంగల్: సమర్థవంతంగా చెత్త నిర్వహణ చేపట్టాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, డీఎంఏ(డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) వీపీ గౌతమ్ అన్నారు. సోమవారం నగర పరిధిలోని పోతననగర్ లో గల లాండ్రో మార్ట్ ట్రాన్స్ఫర్ స్టేషన్ను మేయర్, డీఎంఏతో పాటు బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా లాండ్రో మార్ట్ ను పరిశీలించిన మేయర్, డీఎంఏ యంత్రాల పనితీరును అడిగి తెలు సుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ లాండ్రో మార్ట్ లో రజక సంఘాలతో పాటు రజక సంఘానికి చెందిన స్వయం సహాయక మహిళ సభ్యులకు సుమారు 100 మందికి ఉపాధి కల్పించ డానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సెకండ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ పని తీరును పరిశీలించి గృహాల నుండి సేకరించిన చెత్తను కంపాక్టర్ బిన్ లలోకి పంపడంతో పాటు దశల వారీగా కొనసాగే తీరును పరిశీలించి పక్కాగా జరగడానికి పలు సూచనలు చేశారు. స్వచ్ఛ ఆటో ఓనర్ కం డ్రైవర్ లతో చెత్త సేకరణ తరలింపు విధానం గురించి అడిగి తెలుసుకొని ప్రతి రోజూ ఎంత పరిమాణంలో చెత్త సేకరిస్తున్నారు? తరలింపు సమయంలో చెత్త కింద పడకుండా వాహనంపై కవర్ ను ఉంచుతు న్నారా? తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ (ఐసిసిసి)ని పరిశీలించిన డీఎంఏ పనితీరుపై సంబంధిత అధికా రులను అడిగి తెలుసుకున్నారు. డీఎంఏ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కెమెరాలు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి ఏసిటి ఎస్, ఎన్ఫోర్స్మెంట్ సిస్టమ్ ను పోలీసులే మానిట రింగ్ చేయాలని, ఇందుకోసం అట్టి సిస్టమ్ ను వారికి అప్పగించాలని డీఎంఏ కోరగా వారంలో అందజేస్తామని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కోసం కేటాయించిన వాహ నాలను వేరు చేయాలని వాహనాలు బల్దియా అధి కారులు ప్రతి రోజూ మానిటరింగ్ చేయాలని, జీడ బ్ల్యుఎంసి నుండి మానిటరింగ్ కోసం అధికారిని కేటాయించి మానిటరింగ్ సజావుగా సాగేలా చూడాలని డి ఎం ఏ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డిఎం ఏ షాహిద్ మసూద్, అదనపు కమీషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ ఈలు రాజయ్య, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్ ఇన్చార్జి సిపి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు కృష్ణారెడ్డి, రవీందర్, ప్రసన్న రాణి ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ మహేందర్, డిఎంసి రజిత రాణి, రేణుక టీఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లులకు అవాసంగా పరకాల లైబ్రరీ

- పట్టించుకోని లైబ్రేరియన్
- ఆందోళన పడుతున్న పాఠకులు

అక్షర దర్బార్, పరకాల : హన్మకొండ జిల్లా పరకాల శాఖా గ్రంథాలయం లో పాములు , పిల్లులకు అవాసంగా మారి అక్కడ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులకు దిన దిన గండంగా మారింది. ప్రతీ రోజు గ్రంథ పాలకుడు రాజేంద్రప్రసాద్ కు చెప్పిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అభ్యర్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. గ్రంథ పాలకుడు వచ్చేదే వారానికి రెండు రోజులు గ్రంథాలయాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రంథ పాలకులపై స్థానిక ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ లైబ్రేరియన్ పై చర్యలు తీసుకోవాలని వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులు కోరుతున్నారు.

భూపాలపల్లికి సీఎం క్రీడాజ్యోతి

అక్షర దర్బార్, భూపాలపల్లి : సీఎం క్రీడాజ్యోతి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చేరుకుంది. స్థానిక హనుమాన్ టెంపుల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేత

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి మండలం జంగేడు గ్రామానికి చెందిన దివ్యాంగుడు పైడిపాల సుధాకర్ కు ట్రైసైకిల్ మంజూరు చేయాలని సంక్షేమ అధికారి చిన్నయ్యను కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు సోమవారం సంక్షేమ అధికారి చిన్నయ్య సుధాకర్ కు ట్రైసైకిల్ అందచేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. తన వైకల్యాన్ని గుర్తించి తనకు ట్రైసైకిల్ అందజేసిన కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ మంగిలాల్, సంక్షేమ అధికారి చిన్నయ్య ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న ఎర్రగుంట పల్లి ప్రజలు

- దసరా వేడుకల్లో పోలీసుల ఓవరాక్షన్
- యువకుడిని చితకబాదిన వైనం
- పోలీస్ స్టేషన్ ముందు బాధిత కాలనీవాసుల ధర్నా
- షాడో పోలీసుల హల్చల్

అన్ ఫ్రెండ్లీ పోలీసింగ్..!

అక్షర దర్బార్,కాటారం : కాటారం సబ్ డివిజన్ లో ఫ్రెండ్లీ పోలిసింగ్ వ్యవస్థను ఓ అధికారి ఆధ్వర్యంలో తుంగలో తొక్కుతున్న తీరు విమర్శలకు దారి తీస్తున్నది.సదరు పోలిస్ అధికారి కేవలం డబ్బున్న బడా బాబులు,అధికార లీడర్లతో మాత్రమే ఫ్రెండ్లీ పోలిస్ వ్యవస్థను కొనసాగిస్తుండగా చూస్తూ ఊరుకోవడం పోలిస్ ఉన్నతాధికారుల వంతైందని కాటారం సబ్ డివిజన్ ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.ఇక్కడి లీడర్లంతా మాకు ఫ్రెండ్స్ అంటూ మ్యానేజ్ చేసుకుంటుండగా ప్రేక్షక పాత్ర వహించాల్సిన పరిస్థితి సదరు పోలిస్ బాస్ కు ఎదురవుతోంది.దీంతో ఆయా మండలాల్లో కొందరు పోలిస్ అధికారుల తీరు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో కాటారం సబ్ డివిజన్లో మళ్లీ పోలిస్ పటేల్ వ్యవస్థ నడస్తుందంటూ ఆయా మండలాల సీనియర్ సిటిజన్స్ గుర్తు చేసుకుంటున్నారు.

దసరా రోజు పోలీసుల ఓవరాక్షన్

కాటారం మండలకేంద్రంలోని ఎర్రగుంటపల్లికి చెందిన ప్రజలు దసరా ఉత్సవ నేపథ్యంలో శనివారం డీజేను ఏర్పాటుచేసుకుని అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని జరుపుకున్నారు.ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చిన ఓ ట్రైనీ ఎస్సైతో పాటు డిష్టిక్ గార్డ్ పోలీసులు తమ వాహనాల లైట్స్ ఆఫ్ చేసుకుని వెళ్లి యువకులను చితకబాదడంతో కాలనీ వాసులంతా ఏకమయి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదే క్రమంలో ఎర్రగుంటపల్లికి చెందిన ప్రజలు శనివారం అర్ధరాత్రి కాటారం పోలిస్ స్టేషన్ ఎదుట అకారణంగా దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ధర్నా చేపట్టారు.సుమారు శనివారం రాత్రి 11 గంటల నుండి అర్ధరాత్రి 2 గంటల వరకు పోలిస్ స్టేషన్ ఎదుట బాధిత యువకుల కాలనీ వాసులు బైఠాయించి నిరసన తెలిపడం మండల వ్యాప్తంగా చర్చకు దారి తీసింది.దీంతో అప్రమత్తమైన పోలీసులు సదరు పోలీసులను పిలిపించగా ఫ్రస్టేషన్ లో లాఠీ చార్జ్ చేశామని మమ్మల్ని క్షమించాలని చెప్పడంతో కాలనీ వాసులు శాంతించగా గొడవ సద్దుమణిగింది. అదే విధంగా దసరా రోజు మటన్ షాపుల వద్ద షాపుకో 5 కిలోల మటన్ పోలీసులు వసూలు చేసినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఓ కానిస్టేబుల్ దర్జాగా మటన్ షాపు ల వద్దకు మటన్ ను తీసుకెళ్లినట్లు సమాచారం.

షాడో పోలీసుల హల్చల్

కాటారం సబ్డివిజన్ పరిధిలో షాడో పోలీసులు హల్చల్ చేస్తున్నారు.మేమే పోలీసులమంటూ సంబంధిత పోలిస్శాఖ పెట్రోలింగ్,అధికారుల వాహనాలను నడిపే డ్రైవర్లు వారి సన్నిహితులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై స్థానిక జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శనివారం దసరా రోజున కొందరు డ్రైవర్లు పెట్రోలింగ్,అధికారుల వాహనాలను ర్యాష్ గా నడపడమే కాకుండా తమ ఫ్రెండ్స్ కి వాహనాలను అప్పగించి పోలిస్ శాఖ ప్రతిష్టని దిగజార్చిన తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. కాటారం పోలిస్ పేరుతో టీషర్ట్ ను ధరించి షాడో పోలిస్ గా వ్యవహరిస్తుండగా వారికో పోలిస్ అధికారి అండదండలు మెండుగా ఉన్నాయనేది ఓపెన్ టాక్ .సదరు పోలిస్ అధికారి ఫోను రీల్స్ స్టేటస్ లుగా పెట్టుకోవడంతో ఉబ్బి తబ్బుబ్బవుతున్న పోలిస్ అధికారి వారిని ఇంకా ఎంకరేజ్ చేస్తూ ఎంజాయ్ చేస్తున్న తీరుపై కాటారం లో గుసగుసలు గుప్పుమంటున్నాయి.

ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం కల్పించాలి

- జిల్ల కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి: ప్రజావాణిలో ప్రజలకు నమ్మకం కల్పించేలా సమస్యలను పరిష్కరించి భరోసా ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకున్నారు. ప్రజావాణిలో ప్రజలు అందించిన సమస్యలు పరిష్కారం అయ్యేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 36 వివిధ రకాల దరఖాస్తు లు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్

అక్షర దర్బార్, భూపాలపల్లి: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్ మేకర్స్ ఉత్సహంగా పాల్గొనాలని అన్నారు. ఈ నెల 20 లోపు జిల్లా పోలీసు కార్యాలయంలోని పిఆర్వీ కార్యాలయంలో ధరఖాస్తులను అందజేయాలని వివరించారు. మరిన్ని వివరాలకు 87126 58164 నెంబర్ ద్వారా సంప్రదించాలన్నారు.

సమస్యలను పరిష్కరించుకోవాలి

దుగ్గొండి,అక్షర దర్బార్: విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి వెంటనే పరిష్కరించుకోవాలని రేకంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ ఏ.ప్రత్యూష తెలిపారు. సోమవారం గిర్నిబావి పరిధిలోని రేకంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ సెక్షన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి విద్యుత్ ఏఈ ప్రత్యూష ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వినియోగదారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులై ఉండి గృహ జ్యోతి పథకంలో లబ్ధి పొందని వినియోగదారులు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ బకాయిలను క్రమం తప్పకుండా చెల్లిస్తూ విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో దుగ్గొండి, గిర్నిబావి,నర్సంపేట సెక్షన్ల విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ

అక్షర దర్బార్,తొర్రూరు: మండలంలోని జీకే తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అజ్మీర రమేష్ నాయక్ తండ్రి అజ్మీర చంద్రు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్ చంద్రు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లాక్యా నాయక్, సాగర్, సురేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

గుండెపోటుతో జర్నలిస్టు సుభాష్ మృతి

- పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు నివాళి
- ఆయనతో బంధాన్ని నెమరువేసుకున్న జర్నలిస్టు లోకం
- భీమారంలో విషాదం

అక్షరదర్బార్, హనుమకొండ: సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నాయకపు సుభాష్ సోమవారం గుండె పోటుతో మృతి చెందారు. రెండు దశాబ్దాల నుంచి మీడియాలో తనదైన ముద్ర వేసిన ఆయన మృతి పట్ల పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హనుమ కొండ ములుగు రోడ్డులోని అజర హాస్పిటల్ లో మృతి చెందిన తర్వాత సుభాష్ మృతదేహాన్ని హనుమకొండ భీమా రంలోని ఆయన ఇంటికి చేర్చారు. సమాచారం తెలియగానే ఆయన స్నేహితులు, జర్నలిస్టులు, ఇతరులు పెద్ద సంఖ్యలో బీమారంలోని సుభాష్ ఇంటికి చేరుకున్నారు. సుభాష్ మృతి పట్ల సంతాపం వెలిబుచ్చారు. హనుమకొండ ఎమ్మెల్యే నాయిని న రాజేందర్ రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీంద ్రరావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు జర్నలిస్టు సంఘాల నేతలు పలువురు సుభాష్ నివాళి అర్పించారు. సుభాష్ అకాల మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ వల్లాల వెంకట రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి వేణుమాధవ్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య తీవ్ర సంతాపం తెలిపారు. గడిచిన రెండు దశాబ్దాలుగా జర్నలిస్టుగా సుభాష్ అంకిత భావంతో పని చేశారని కొనియాడారు. జర్నలిస్టు యూనియన్ నాయకునిగా కొనసాగుతూనే పాత్రికేయునిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ఆయన మృతి సమాజానికి, జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ వి.రఘుపతి రావు, బ్యూరో చీఫ్ రాజునారాయణ, సీనియర్ జర్నలిస్టులు లెనిన్, నవీన్, మెండు రవీందర్, పి.వెంకటేశ్వర్లు, అరుణ్, టి. వెంకట్ తదితరులు సుభాష్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. సుభాష్ స్వగ్రామం భీమారంలో విషాదం చోటుచేసుకుంది.

భద్రకాళి సన్నిధిలో కేంద్రమంత్రి

అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ లోని భద్రకాళి అమ్మవారిని కేంద్ర బొగ్గు గనులు, మైన్స్ శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సోమవారం దర్శనం చేసుకున్నారు. భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం వచ్చిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డీవో వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఆలయానికి వచ్చిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అధి కారులు ఘన స్వాగతం పలకగా, పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మ వారికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు కేంద్రమం త్రికి ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆలయ పూజారులు ఆలయ వస్త్రాలతో ఘనంగా సన్మానిం చారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషు భారతి, బీజేపీ నేతలు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళీ అమ్మవారికి మొక్కులు సమర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన సొల్లేటి మల్లమ్మ ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందింది. కాగా, సోమవారం రేకంపల్లి రెడ్డి సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మృతురాలి కుమారులు సొల్లేటి చంద్రారెడ్డి, సొల్లేటి మాధవరెడ్డి, కొమరారెడ్డిని ఓదార్చారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్ర మంలో బుర్ర నరసింహారెడ్డి, తోకల ప్రతాపరెడ్డి, పింగిలి రవీందర్ రెడ్డి, పింగిలి మోహన్ రెడ్డి, తోకల నరసింహారెడ్డి, పింగిలి చాణిక్య రెడ్డి, సొల్లేటి భాస్కర్ రెడ్డి, సొల్లేటి విజయ్ రెడ్డి, అజయ్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

: ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, భూపాలపల్లి : పోలీసులు సత్వరంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాల యంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 12 మంది ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా ఎస్సైలు, సీఐలను ఆదేశించారు.

18న ఆ నలుగురి
వాంగ్మూలం నమోదు

- కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం దావా
- పిటిషన్ పై విచారణ జరిపిన నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు
- బాల్క సుమన్, దాసోజు శ్రవణ్, సత్యవతి, తుల ఉమ వాంగ్మూలాలను నమోదు చేయనున్న కోర్టు

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువునష్టం దావా కేసులో ఈ నెల 18న నాంపల్లి కోర్టు సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేయనుంది. కేటీఆర్ పిటిషన్‌పై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేస్తామని తెలిపింది. పిటిష నర్ కేటీఆర్‌తో పాటు సాక్షులుగా ఉన్న బాల్క సుమన్, దాసోజు శ్రవణ్, సత్యవతి రాథోడ్, తుల ఉమ వాంగ్మూలాలను నమోదు చేస్తామని వెల్లడించింది. అనంతరం తదుపరి విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది. తన పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగిం చేలా కొండా సురేఖ మాట్లాడారంటూ నాంపల్లి కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం నిరాధారమైన ఆరోప ణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. తనపై చేసిన వ్యాఖ్యలకు గాను వారం రోజుల్లో క్షమాపణ చెప్పాలని, లేదంటే పరువు నష్టం దావా వేస్తానని అంతకుముందు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. ఇచ్చిన గడువు ముగియడంతో మంత్రిపై పరువు నష్టం దావా వేశారు.

శోభాయాత్రలో పాల్గొన్న మహిళా భక్తులు

వైభవంగా దుర్గామాత నిమజ్జనం

అక్షర దర్బార్, ఏనుమాముల: 14వ డివిజన్ వివేకానంద కాలనీలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటాయి.భక్తి శ్రద్ధతో మహిళలందరూ అమ్మవారికి పూజలు నిర్వహించి, ప్రజలంతా ఆయురారోగ్యా లతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవా రికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని నిమజ్జనా నికై కోలాటాలతో, డప్పు చప్పుళ్ళతో, ఒగ్గు డప్పులతో నాట్యాలు చేస్తూ, డీజే సౌండ్స్ తో మహిళలందరూ పాల్గొని దుర్గామాతని పోయిరావమ్మా అంటూ సాగనంపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, కేసముద్రం : మండలంలోని కొత్తూరు (పెద్ద మోరితండ) గ్రామానికి చెందిన శివకోటి రాజమ్మ సోమవారం నాడు గుండెపోటుతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న మాజీ వార్డ్ సభ్యులు బానోత్ కిషన్ నాయక్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.అనంతరం మృతురాలి దహన సంస్కారాలకు ఐదు వేల రుపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు.గత కొంత కాలంగా గ్రామంలోని బాదితుల కుటుంబాల పట్ల మానవ త్వాన్ని చాటుకుంటున్న బానోత్ కిషన్ నాయక్ ను గ్రామంలోని ప్రజలు ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సారంపెల్లి సంజీవ రెడ్డి,కుర్ర సుధాకర్,బండారు ప్రభాకర్,లక్ష్మణ చారి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న కిషన్ నాయక్

ఉప్పరపల్లి పంచాయతీ కార్యాలయానికి దారేది?

గుట్టమీద పంచాయతీ భవనం

- భవనాన్ని ప్రారంభించి రెండేళ్లవుతున్న సరైన రోడ్డు లేని వైనం
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- పింఛన్లు తీసుకునేందుకు వృద్ధుల పాట్లు
- పట్టించుకోని పాలకులు

అక్షర దర్బార్/కేసముద్రం: నూతన పంచాయతీ భవనం నిర్మించి గత రెండేళ్ల క్రితం అట్టహాసంగా ప్రారంభించారు.గుట్టమీద కట్టిన ఆ పంచాయతీ భవనానికి సరైన రహదారి లేక వృద్ధులు,ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.వృద్ధులు పింఛన్ తెచ్చుకోవాలంటే వేలిముద్రలు పడక పంచాయతీ భవనానికి వెళ్లవలసిన పరిస్థితి.పింఛన్ లు తీసుకోవాలంటే.. నానా ఇబ్బందులు ఎదుర్కోవలిసిన దుస్థితి.గత రెండు సంవత్సరాల క్రితం అంగరంగ వైభవంగా మండలంలో నూతన పంచాయతీ భవనాలను గత ప్రభుత్వ పెద్దలు ప్రారంభించారు కానీ ప్రారంభమై.. రెండేళ్లు గడిచిన సరైన రహదారి లేని దుస్థితి... కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఇంత దయనీయమైన పరిస్థితి నెలకొలడం బాదాకరం.గత రాష్ట్ర ప్రభుత్వం నూతన పంచాయతీ భవనాలకు రూపకల్పన చేసింది.అందులో భాగంగానే..ఉప్పరపల్లి గ్రామంలో.. రెండేళ్ల క్రితం కొత్త పంచాయతీ భవనాన్ని గ్రామ పరిధిలోని గుట్ట మీద నిర్మించారు.దీనిని అప్పటి ఎమ్మెల్యే విచ్చేసి గ్రాండ్ గా ప్రారంభించారు.ఆనాడు.. ప్రారంభోత్సవం సందర్భంగా.. గ్రామాన్ని మంచిగ అభివృద్ధి చేసుకోవాలని,పంచాయతీ భవనానికి మంచి రహదారులు వేసుకోవాలని చెప్పారు.అయితే.. స్థానికంగా ఉన్నటువంటి అప్పటి ప్రజాప్రతినిధులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించారు.అప్పటి ఎమ్మెల్యే ఆదేశాలనే వారు బేఖాతరు చేశారు.పంచాయతీ కార్యాలయానికి యువకులు వెళ్లడానికి ఎలాంటి ఇబ్బంది లేదు,కానీ మధ్యవయస్సు నుంచి వృద్ధుల వరకు వెళ్లాలంటే.. నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. మూడు కాళ్లవాళ్లు మాత్రం వెళ్లలేక తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారు.పలువురు వృద్ధులు ఇటీవల పింఛన్ తీసుకోవడానికి వెళ్లగా.. గుట్టమీదికి ఎక్కలేక సొమ్మసిల్లి కింద పడిన సందర్భాలు కూడా ఉన్నాయి.వీటిని భయటికి రాకుండా పలువురు నాయకులు జాగ్రత్తలు పడ్డారు.ఇలాంటి పరిస్థితిలోనైనా పంచాయతీ అధికారులు,గ్రామంలోని నాయకులు.. తక్షణమే సీసీరోడ్డు తీర్మానం చేసి రహదారిని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు.కొత్త పంచాయతీకి కనీసం పోవడానికి సరైన రహదారిలేక.. గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చిన పంచాయతీ భవనానికి ఉరకవలసిందే అలాంటి భవనం గుట్టమీద కట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పరిపాలన సౌలభ్యం కోసం గత రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి శ్రీకరం చుడితే వాటికి సరైన దారులు లేక తిప్పలు పడే పరిస్థితి.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రజల సౌకర్యార్థం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ భవనానికి రహదారి ని ఏర్పాటు చేసేలా ఉన్నతాధికారులకు ఆదేశాలను జారీ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు... స్థానిక ఎమ్మెల్యే వృద్ధుల కష్టాలను గమనించి చర్యలు తీసుకుంటారా లేక.. ఇలానే వదిలేస్తారా అనేది వేచి చూడాల్సిందే మరి..

లారీ కింద పడి యువకుడు మృతి

- బైక్ అదుపుతప్పడంతో ప్రమాదం
- తొర్రూరు పట్టణ కేంద్రంలో ఘటన

అక్షర దర్బార్,తొర్రూరు: ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోర్ వేల్ లారీ కింద పడి యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...మేడ్చల్ జిల్లా సూరారంకు చెందిన కూన వరుణ్ (20) అనే యువకుడు తన స్నేహితుడు సూర్యతో కలిసి హైదారాబాద్ నుండి ఖమ్మంకు బయలుదేరాడు. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై తొర్రూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోవడంతో అదే సమయంలో వెనుక వైపు నుండి వస్తున్న బోర్ వేల్ లారీ మిదికెక్కడంతో వరుణ్ అక్కడికక్కడే మరణించారు. వరుణ్ స్నేహితుడు సూర్య స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వరుణ్ ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న తొర్రూరు ఎస్సై ఉపేందర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నివాళులర్పిస్తున్న సీపీఐ ఎంఎల్ నాయకులు

ప్రొఫెసర్ సాయిబాబా మృతి తీరని లోటు

అక్షర దర్బార్, భూపాలపల్లి : ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు తీరని లోటు అని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. సోమవారం భూపాలపల్లి పార్టీ ఆఫీసులో సాయిబాబా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్, ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శిలపాక నరేష్ ,రాకేష్, రవి పాల్గొన్నారు.

దివ్యాంగులకు సీతక్క గుడ్ న్యూస్

- త్వరలో బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- దివ్యాంగుల జాబ్ పోర్టల్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క
- రిజిస్టర్ చేసుకుంటే అర్హత ప్రకారం ఉద్యోగాలు

అక్షరదర్బార్, హైదరాబాద్: దివ్యాంగులు కంపెనీల చుట్టూ ఇకపై తిరగాల్సిన అవసరం లేదు. వారికి ఉద్యోగాలు కల్పించే దివ్యాంగుల జాబ్ పోర్టల్‌ను రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సోమవారం మహిళా సంక్షేమ శాఖలో 10 మందికి అపాయింట్మెంట్ లెటర్స్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలు క్వాలిఫికేషన్ ప్రకారం ఉద్యోగాలు వస్తాయన్నారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒక శాతం రిజర్వేషన్ను నాలుగు శాతానికి పెంచే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల్లోనూ దివ్యాంగులకు రిజర్వేషన్ పాటిస్తామని మంత్రి చెప్పారు. బ్యాక్ లాగ్ పోస్టులకు త్వరలో భర్తీ చేయనున్నట్లు సీతక్క తెలిపారు. దీనిపై కసరత్తు జరుగుతోందని చెప్పారు. దివ్యాంగుల పరికరాల కోసం బడ్జెట్‌లో రూ.50 కోట్లు వెచ్చించినట్లు వివరించారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమాల్లో చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. వారికి అవసరమైన పరికరాల కొనుగోలు కోసం ఈ ఏడాది బడ్జెట్లో రూ.50 కోట్ల ఖర్చు చేస్తున్నాం. మహిళ సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయంలో పది మందికి ఉద్యోగాలు ఇస్తూ నియామక పత్రాలు జారీ చేశామని మంత్రి సీతక్క అన్నారు.

- ప్రత్యేక పోర్టల్

ప్రైవేట్ సంస్థల్లో దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాల కోసం యూత్ ఫర్ జాబ్స్ స్వచ్ఛంద సంస్థతో కలిసి ప్రత్యేకంగా తయారు చేసిన vikalangulajobportal.telangana.gov.in పోర్టల్ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఇతరులతో పోటీ పడేందుకు దివ్యాంగులకు ఎన్నో అవరోధాలు ఉంటాయి. అందువల్ల వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆన్లైన్ జాబ్ పోర్టల్ రూపొందించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. పోర్టల్లో నమోదు చేసుకుంటే అర్హత ప్రకారం ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రైవేటు సంస్థలు కూడా ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ నిధుల్లో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, దివ్యాంగుల సహకార సంస్థ ఛైర్మన్ వీరయ్య, జేడీ శైలజ తదితరులు పాల్గొన్నారు.